కస్తూర్బాలో కష్టాలు

మారుమూల ప్రాంతాల్లో ఉంటూ చదువు మధ్యలో మానేసి, పేదరికంతో ఉన్నత చదువులకు నోచుకోని విద్యార్థినులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కస్తూర్బా బాలికల పాఠశాలలను నిర్వహిస్తుంది. ప్రభుత్వ ఉద్దేశం బాగానే ఉన్నా.. ఆచరణలో మాత్రం కనీస మౌలిక వసతులు లేకపోవడంతో నిత్యం విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కస్తూర్బా విద్యాలయాల్లో తాగునీరు, బాత్రూంలు, ఆహారంలో మెనూ పాటించకపోవడం వంటి అనేక సమస్యలు విద్యార్థులను వేధిస్తున్నాయి. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను 'సాక్షి' బుధవారం వెలుగులోకి తీసుకొచ్చింది.

– సాక్షి, నెట్‌వర్క్‌



ధరూరులో మిషన్‌ భగీరథ నీళ్లను బకెట్లతో పట్టుకెళ్తున్న విద్యార్థులు

వడ్డేపల్లి: స్థానిక కేజీబీవీ పాఠశాల, కళాశాలతోపాటు రాజోళి కేజీబీవీ పాఠశాలను వడ్డేపల్లి గట్టుపై నిర్మించిన భవన సముదాయంలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. వడ్డేపల్లి కేజీబీవీలో 252 మంది, కళాశాలలో 134 మంది, రాజోళి కేజీబీవీలో 214 మంది మొత్తం 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. బోర్‌ బావిలో నీరు రావడం లేదు. మిషన్‌ భగీరథ నీటితోనే సరిపెట్టుకుంటున్నారు. మూత్రశాలల్లో నీరు సరిగా లేక కంపు కొడుతున్నాయి.

ధరూరు: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు నీటి సమస్య తీవ్రంగా ఉంది. మొత్తం 220 మంది విద్యార్థులు ఉన్నారు. ఏళ్ల తరబడి బోరు మోటారు ద్వారా వచ్చే ఉప్పునీటితో ఇబ్బందులు పడుతున్నారు.

మానవపాడు: మండలంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణ చుట్టూ పిచ్చిగడ్డి ఏపుగా పెరిగింది. మిషన్‌ భగీరథ నీరు లీకేజీ అవుతున్నాయి. విద్యుత్‌ బల్బులు వెలుగడం లేదు.

ఉండవెల్లి: మండలంలోని కలుగోట్ల కస్తూర్బా పాఠశాలలో 196 మంది విద్యార్థులకు కేవలం 9 మరుగుదొడ్లు ఉన్నాయి. గేట్‌ లేకపోవడంతో కుక్కలు పాఠశాల ఆవరణలోకి వస్తున్నాయి.

అయిజ: మండలంలోని కేజీబీవీ పాఠశాల, కళాశాలలో 370 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. విద్యార్థులకు సరిపడ తాగునీరు రావడం లేదు.


మానవపాడు పాఠశాల ఆవరణలో పిచ్చిగడ్డి


కలుగోట్లలో గేటు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయం


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్‌రెడ్డి

గట్టు: అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు గంగిమాన్‌దొడ్డి, ఆరగిద్ద గ్రామాల్లో కమ్యూనిటీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ రైతుల అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్‌ జంబురామన్‌గౌడ్‌, గద్వాల వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ శ్రీధర్‌గౌడ్‌, ఎంపీపీ విజయ్‌కుమార్‌, పీఏసీఎస్‌ చైర్మన్‌ వెంకటేష్‌, రామకృష్ణారెడ్డి, బల్గెర హనుమంతు, ఇమాంసాబ్‌, నాయకులు బస్వరాజు, తిమ్మప్ప, బజారి, వెంకటేష్‌, సంతోష్‌, జయన్న, పాల్గొన్నారు.

ఉత్సాహంగా కబడ్డీ పోటీలు

మల్దకల్‌: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం మండలంలోని బిజ్వారం క్రీడా ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ప్రారంభించారు. పోటీలకు తిలకించేందుకు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు మండల, జిల్లా స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్‌ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌ జంబురామన్‌గౌడ్‌, గద్వాల మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ శ్రీధర్‌గౌడ్‌, ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీలు ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి, సర్పంచు లక్ష్మన్న, నాయకులు శ్రీనివాసరెడ్డి, తిమ్మారెడ్డి, భరత్‌కుమార్‌రెడ్డి, అజయ్‌, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పీఆర్‌సీని అమలు చేయాలి

గద్వాల అర్బన్‌: విద్యుత్‌ ఉద్యోగులకు గతేడాది ఏప్రిల్‌ నుంచి అమలు చేయాల్సిన పీఆర్‌సీని నేటి వరకు అమలు చేయడం లేదని విద్యుత్‌ ఎంప్లాయిస్‌ యూనియన్‌ హెచ్‌ 82 కమిటీ జిల్లా నాయకులు ఎండీ రఫీ, సుధాకర్‌, మాసుమ్‌లు అన్నారు. బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో జిల్లా కేంద్రంలోని ఎస్‌ఈ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ప్రతి సబ్‌ స్టేషన్‌లో ఫోర్త్‌ ఆపరేటర్‌ని నియమించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో శ్రీరాములు, భీమయ్య, తిరుమలేష్‌, కేశవులు తదితరులు పాల్గొన్నారు.


ధర్నా చేపడుతున్న యూనియన్‌ నాయకులు

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు


ఆముదం పంటను పరిశీలిస్తున్న అధికారులు

ఎర్రవల్లిచౌరస్తా: సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి అయూబ్‌ సూచించారు. బుధవారం ఇటిక్యాల మండలంలోని చాగాపురంలో యాసంగిలో సాగు చేసిన ఆముదం పంటను రైతులతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆముదం పంట దాదాపు రెండు నెలల దశలో ఉన్నందున శనగపచ్చ పురుగు ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. దీని నివారణ కోసం క్లోరిపైరిఫాస్‌ 20 ఈసీ అనే మందును 2ఎంఎల్‌ లీటర్‌ నీటికి చొప్పున కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భరత్‌, జయ్యన్న, వీఆర్‌ఏలు, రైతులు, తదితరులు ఉన్నారు.

పేదలకు అండగా బీజేపీ

ధరూరు: కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకోవడం ఎంతవరకు సమంజసమని బీజేపీ నాయకురాలు డీకే స్నిగ్ధారెడ్డి అన్నారు. మండలంలోని పారుచర్లలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు రాజేష్‌ అధ్యక్షతన 'ప్రజా గోస – బీజేపీ భరోసా' కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఉచిత బియ్యం పంపిణీ, వైకుంఠధామాలు కేంద్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి, సీనియర్‌ నాయకులు సంజీవ్‌ భరద్వాజ్‌, కిష్టన్న, శేఖర్‌రెడ్డి, పాల్గొన్నారు.

కేటీదొడ్డి: ప్రజా సమస్యలపై కార్యకర్తలు నిరంతరం పోరాడాలని బీజేపీ జిల్లా అసెంబ్లీ కన్వీనర్‌ రామాంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని మల్లాపురం, చింతలకుంట గ్రామాలలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌లు కుశ, జయప్పల సమక్షంలో కార్నర్‌ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్‌ అధ్యక్షుడు మహదేవ్‌, సాయన్న, ధనుంజయ్‌, తదితరులు పాల్గొన్నారు.

గట్టు: కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అండగా నిలిచిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గద్దం కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం రాయాపురంలో బీజేపీ భరోసా యాత్రలో భాగంగా స్ట్రీట్‌ కార్నర్‌ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో విఫలమైందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బల్గెర శివారెడ్డి, రాముడు, ఆంజనేయులు, నర్సింహులు, అంబన్న, సోమేష్‌, కగ్రెప్ప, ఊసేన్‌, తిమ్మప్ప, వీరేష్‌ తదితరులు పాల్గొన్నారు.


రాయాపురంలో మాట్లాడుతున్న గద్దం కృష్ణారెడ్డి

మల్దకల్‌: సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, డీకే స్నిగ్ధారెడ్డిలు అన్నారు. బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అమరవాయి, మల్దకల్‌ గ్రామాల్లో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవీఎన్‌రెడ్డిని గెలిపించాలని వారు ఉపాధ్యాయ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బండల వెంకట్రాములు, ఆనంద్‌, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌ రెడ్డి, వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి రిమాండ్‌

గద్వాల క్రైం: పాత కక్షలతో ఒకరిపై దాడికి పాల్పడిన ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఎస్‌ఐ అబ్దుల్‌ షుకుర్‌ తెలిపారు. మూడు రోజుల కిందట సుంకులమ్మ మెట్టు వద్ద చెనుగోనిపల్లి గ్రామానికి చెందిన శాలిమియాను కర్రలతో ఇద్దరు దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బుధవారం సాయంత్రం సోను, రాఘవేందర్‌లను అదుపులోకి తీసుకుని గద్వాల కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కుష్టుపై అప్రమత్తత అవసరం

రాజోళి: కుష్టుపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా పారా మెడికల్‌ అధికారి మల్లికార్జున అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన పర్యటించి వ్యాధిగ్రస్తులకు మందులను పంపిణీ చేశారు. అంతకుముందు గ్రామంలో అవగాహన కల్పించారు. అనుమానితులను పరీక్షించి, వారి శరీరంపై ఉన్న మచ్చలను పరిశీలించారు. రాగి రంగులో స్పర్శలేని మచ్చలు ఉంటే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో హెల్త్‌ సూపర్‌వైజర్‌ హెలెన్‌, రంజిత్‌ కుమార్‌, జయప్రకాష్‌, మద్దమ్మ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

'పది'లో ప్రతిభ చాటాలి

శాంతినగర్‌: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు కేజీబీవీ సెక్టోరియల్‌ ఆఫీసర్‌ ఫర్జానా సూచించారు. బుధవారం వడ్డేపల్లి, రాజోళి కేజీబీవీ పాఠశాలలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. ప్రణాళికా ప్రకారం చదివాలని కోరారు. ఆమె వెంట వడ్డేపల్లి కేజీబీవీ ఎస్‌ఓ పద్మ, రాజోళి ఎస్‌ఓ చంద్రకళ, ఉపాధ్యాయులు ఉన్నారు.

అంగన్‌వాడీల కేంద్రాల పరిశీలన

మానవపాడు: మండలంలోని మద్దూరులో అంగన్‌వాడీ సెంటర్లను బుధవారం సూపర్‌వైజర్‌ ఆస్మా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచరు సమయపాలన పాటించాలని సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు. రికార్డులను తనిఖీ చేశారు. వయస్సు తగ్గ బరువు, ఎత్తు పిల్లలు ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలి

అలంపూర్‌: ఆశవర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నరసింహా, అంగన్‌వాడీ వర్కర్స్‌ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ డిమాండ్‌ చేశారు. బుధవారం పట్టణంలోని కేవీపీఎస్‌ కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీడీఎస్‌ కేంద్రాలకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించాలన్నారు. గుజరాత్‌ రాష్ట్రంలో అమలు చేస్తున్న గ్రాట్యుటీ తెలంగాణలో కూడా ఇవ్వాలని డిమాండ్‌ చేశారు. ఆశావర్కర్లకు పారితోషికాలు కాకుండా కనీస వేతనం రూ. 26 వేలు ప్రకటించాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాదిరి ఫిక్స్‌డ్‌ వేతనం రూ. 10 వేలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శాంతమ్మ, లక్ష్మీకాంతమ్మ, రూపప్రియ పద్మావతి, నాగేశ్వరమ్మ, అంజనమ్మ ఉన్నారు.

ఎరువులపై సబ్సిడీలు కేంద్రమే భరిస్తోంది

శాంతినగర్‌: రైతులకు తక్కువ ధరకు అందించే యూరియా, కాంప్లెక్స్‌ ఎరువుల సబ్సిడీలను కేంద్రం భరిస్తున్నందును రైతులకు మేలు జరుగుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి అన్నారు. వడ్డేపల్లి మండలంలోని రామాపురంలో మండల అధ్యక్షుడు నరసింహ ఆధ్యక్షతన, శక్తి కేంద్ర ఇన్‌చార్జ్‌ ఈశ్వర్‌ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి రామాపురంలో కార్నర్‌ మీటింగ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులు వాడే యూరియా, కాంప్లెక్స్‌ ఎరువులపై ప్రతి బస్తాపై కేంద్రం సుమారు రూ.2 వేల వరకు భరిస్తుందన్నారు. రైతులకు ఎకరాకు రూ.6 వేలు పీఎం కిసాన్‌ పథకం కింద అందిస్తుందన్నారు.

దళారులను నమ్మి మోసపోవద్దు

అలంపూర్‌: దళారులను నమ్మి మోసపోవద్దని క్యాతూర్‌ పీఏసీఎస్‌ అధ్యక్షుడు రాఘవరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని క్యాతూర్‌ పీఏసీఎస్‌లో పప్పుశనగ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్‌ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం పప్పుశనగకు క్వింటాలుకు రూ.5335లు ప్రకటించిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ కార్యదర్శి హుసేన్‌ పీర, ఏఈఓ మానస, పీఏసీఎస్‌ డైరెక్టర్లు మోహన్‌ రెడ్డి, జంగం సదాశివయ్య, నరసింహ, రైతులు ఉన్నారు.

రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి అన్నారు. బుధవారం అలంపూర్‌ చౌరస్తాలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఉండవెల్లి మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయలోపంతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయకపోవటం సరికాదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఇప్పటికైనా రైతులకు అనువుగా ఉండే విధంగా కేంద్రం ఏర్పాటు చేయాలని లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దిలేటి, జీకే ఈదన్న, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న వెంకటస్వామి

పల్లెల ప్రగతిపై నిర్లక్ష్యం తగదు


సమస్యలు తెలుసుకుంటున్న రంజిత్‌ కుమార్‌

కేటీదొడ్డి: పల్లెల ప్రగతిపై ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్‌ గొంగ్లళ్ల రంజిత్‌ కుమార్‌ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని పాగుంట, ముసల్‌దొడ్డి గ్రామాలలో పల్లె నిద్ర చేశారు. బుధవారం ఉదయం గ్రామంలోని పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. అనంతరం రంజిత్‌కుమార్‌ మాట్లాడుతూ గ్రామాలలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. పాగుంట క్యాంపులో సుమారు 50 ఇళ్లకు పైగా తాగునీరు సరఫరా కావడం లేదని అధికారులు వెంటనే స్పందించి సమస్య పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లవన్న, అంజి, బీమన్‌గౌడ్‌, సామెల్‌, స్వామి, వెంకటేష్‌, దేవేందర్‌, రాము, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ హయాంలోనే రాష్ట్రం సుభిక్షం

ఉండవెల్లి: కాంగ్రెస్‌ హయాంలోనే రైతులు సుభిక్షంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే సంపత్‌ కుమార్‌ అన్నారు. బుధవారం మండలంలోని హాథ్‌సే హాథ్‌ జోడో యాత్రలో భాగంగా భైరాపురం, బస్వాపురం గ్రామాలలో ఆయన పర్యటించారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపాల్‌, నాగరాజు, రమేష్‌, నయీం, రాజు, సర్పంచు నాగేష్‌, తదితరులు పాల్గొన్నారు.


భైరాపురంలో పర్యటిస్తున్న సంపత్‌కుమార్‌

బాల్య వివాహాల నివారణకు చర్యలు


మాట్లాడుతున్న తహసీల్దార్‌ జయరాములు

శాంతినగర్‌: బాల్య వివాహాల నివారణకు చర్యలు తీసుకుంటునట్లు తహసీల్దార్‌ జయరాములు అన్నారు. బుధవారం వడ్డేపల్లి ఐకేపీ భవనంలో యంవీ ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మండల స్థాయి యువజన సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌ హాజరై మాట్లాడారు. గ్రామస్థాయిలో బాలల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్న యువకులను ఆయన అభినందించారు. బాలకార్మికులు, బాల్యవివాహాల గురించి అవగాహన కల్పించారు. ఎంపీడీఓ రాఘవ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం మనదన్నారు. యువత మంచి దారిలో నడిస్తే దేశం అన్నిరంగాల్లో ముందుంటుందన్నారు. సమావేశంలో మున్సిపల్‌ చైర్మన్‌ కరుణ, యంవీఎఫ్‌ కోఆర్డినేటర్‌ హనిమిరెడ్డి, నాగపుల్లయ్య, డీసీపీఓ నర్సింహ, యూత్‌ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడలతో బంగారు భవిష్యత్‌

ధరూరు: క్రీడలతో బంగారు భవిష్యత్‌ ఉంటుందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు గోవిందు అన్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా బుధవారం నిర్వహించిన మండల కేంద్రంలో ఓపెన్‌ టు ఆల్‌ కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోవిందు మాట్లాడుతూ క్రీడలతో యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడుతుందన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పరుషరాముడు, సుదర్శన్‌, జగదీష్‌, చిన్న, దరెప్ప, రమేష్‌, కృష్ణ, ఆంజనేయులు, రాజు, దస్తగిరి గౌడ్‌ పాల్గొన్నారు.


పోటీలను ప్రారంభిస్తున్న గోవిందు

బీఆర్‌ఎస్‌, బీజేపీలను నమ్మొద్దు


మాట్లాడుతున్న పటేల్‌ ప్రభాకర్‌రెడ్డి

మల్దకల్‌: రాష్ట్రంలో బీఆర్‌ఎస్‌, కేంద్రంలో బీజేపీ పార్టీలను ప్రజలు నమ్మొద్దని ఆ రెండు ఒక్కటేనని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఆ పార్టీలు విఫలమయ్యావని కాంగ్రెస్‌ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్‌ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. హాథ్‌ సే హాథ్‌ జోడో అభియాన్‌ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని మంగంపేట, అడివిరావల్‌చెర్వు గ్రామాలలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్‌ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా దళితుడు చేస్తానని చెప్పి కేసీఆర్‌ మాట తప్పారన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీధుల వెంట తిరిగి వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్‌ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ నాయకులు నారాయణరెడ్డి, గౌస్‌, షేక్‌జమాల్‌, వెంకట్‌ రెడ్డి, వెంకటేష్‌, ఇలియాస్‌, రాజేంద్ర, రవినాయుడు, మాజీద్‌, వెంకటన్న, బుచ్చిరెడ్డి, కోటేష్‌గౌడు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

అయిజ: ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్‌ అభియాన్‌ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని సాయి శివ ఆస్పత్రిలో డాక్టర్‌ అబులేష్‌ ఇద్దరు టీబీ పేషంట్లను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తులకు టీబీ చికిత్స కాలం వరకు పౌష్టికాహారం సరుకులు అందజేశారు.

కుక్కలను తరలించండి

ఎర్రవల్లిచౌరస్తా: గ్రామంలో ఉన్న కుక్కలు, కోతులను తరలించాలని హనుమాన్‌ యూత్‌ ఆధ్వర్యంలో బుధవారం ఎర్రవల్లి పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో హనుమాన్‌ యూత్‌ సభ్యులు, గ్రామ ప్రజలు ఉన్నారు.

క్లుప్తంగా

మంత్రి పరామర్శ



గట్టు: రాష్ట్ర స్పోర్ట్స్‌ అథారిటీ చైర్మన్‌ డాక్టర్‌ ఆంజనేయగౌడ్‌ సోదరుడు నర్సన్‌గౌడు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం మండల కేంద్రంలోని ఆలూరు గ్రామంలో దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్‌ గౌడ్‌, జెడ్పీ చైర్‌పర్సన్‌ సరిత, అలంపూర్‌ ఎమ్మెల్యే అబ్రహం, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌ సాయిచంద్‌, స్టేట్‌ కన్స్యూమర్‌ ఫెడరేషన్‌ కార్పొరేషన్‌ చైర్మన్‌ గట్టు తిమ్మప్ప, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్‌ బండారి భాస్కర్‌లు ఆంజనేయగౌడ్‌ పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌ అధ్యక్షుడు కిషోర్‌కుమార్‌, వడ్డేపల్లి జెడ్పీటీసీ రాజు, తిరుపతయ్య, బల్గెర హనుమంతు, లక్ష్మీరెడ్డి, పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

అయిజ: గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలని వెటర్నీ అసిస్టెంట్‌ సర్జన్‌ స్వరూప రాణి కోరారు. బుధవారం మండలంలోని పులికల్‌, రాజాపురం, యాపదిన్నె, కుర్వపల్లి గ్రామాల్లో సిబ్బంది మొత్తం 9319 గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేశారు. జీవాలకు ఆరోగ్యంపై కాపరులు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



గద్వాల అర్బన్‌: సీపీఐ ఎంఎల్‌ ప్రజాపంథా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తాలో ఆ పార్టీ గద్వాల డివిజన్‌ కార్యదర్శి చింతరేవుల కృష్ణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు జమ్మిచేడు కార్తీక్‌, రఫీక్‌, అంజి, వాసు, జమ్మన్న, పరుశరాం తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన గ్యాంగ్‌ గోపన్న (90)అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్‌ వి.ఎం అబ్రహం బుధవారం గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థికసాయం అందజేశారు.

నాణ్యతగా పునరావాస కేంద్రం



ధరూరు: నాణ్యతగా పునరావాస కేంద్రం నిర్మించాలని పాగుంట ఆలయ కమిటీ చైర్మన్‌ నాగర్‌దొడ్డి వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం కృష్ణానది పరివాహక ముంపు గ్రామమైన నాగర్‌దొడ్డి నూతన పునరావాస కేంద్రం పనులకు ఆయన భూమి పూజ చేశారు. సాయంత్రం పనులను ప్రారంభించారు. ప్రభుత్వం సేకరించిన పొలంలో అన్ని హంగులతో పునరావాస కేంద్రాన్ని తీర్చిదిద్దుతామన్నారు. అందరికీ ప్లాట్లు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో భీంరెడ్డి, నర్సింహులు, బషీర్‌ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌కు మెమో జారీ

మానవపాడు: విధుల్లో నిర్లక్ష్యం వహించిన అంగన్‌వాడీ టీచర్‌కు సూపర్‌వైజర్‌ ఆస్మా మెమో జారీ చేశారు. బుధవారం మండలంలోని అంగన్‌వాడీ సెంటరు–1ను ఆమె సందర్శించారు. సరైన భోజనం వడ్డించకపోవడంతో చిన్నారులు కేంద్రానికి ఐదుమందే రావడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అంగన్‌వాడీ టీచర్‌ వెంకటనరసమ్మకు మెమో జారీ చేశారు.

వ్యక్తికి రిమాండ్‌

ఉండవెల్లి: మండలంలోని పుల్లూరు శివారులో ఈ నెల 17న అక్రమంగా ఇసుకను తరలిస్తున్న పంచలింగాలకు చెందిన వ్యక్తి రామనాయుడు పరారీలో ఉండగా బుధవారం పోలీసులు పట్టుకున్నారు. అలంపూర్‌ కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్‌కు జడ్జి విధించినట్లు ఎస్‌ఐ బాల్‌రాజు తెలిపారు.